www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 29 జూలై 2022




# డ్యూటీ మైండ్ రామారావు

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 29 జూలై 2022

# డ్యూటీ మైండ్ రామారావు

మాస్ మహారాజ్ రవితేజ క్రాక్ సినిమా తో ఈ ఇయర్ అద్భుతమైన కంబ్యాక్ ని సొంతం చేసుకున్నాడు. ఈ సినిమా తర్వాత రవితేజ వరుస పెట్టి సినిమాలను కమిట్ అవ్వడం మొదలు పెట్టగా ముందుగా రామారావు ఆన్ డ్యూటీ సినిమా తో ఆడియన్స్ ముందుకు రాబోతున్న రవితేజ ఈ సినిమా షూటింగ్ ను స్పీడ్‌గా ఫినిష్ చేయడం విశేషం. శరత్ మండవ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రవితేజ గవర్నమెంట్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన సరసన హీరోయిన్లుగా రజీషా విజయన్ , దివ్యాంశ కౌశిక్ నటించారు. ఇప్పటికే ఈ సినిమాకి సామ్ సి ఎస్ అందించిన పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే, ఈ మూవీని ఈనెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నారు.

ఈ సినిమా తర్వాత కొత్త దర్శకుడు శరత్ డైరెక్షన్‌లో రామారావ్ ఆన్ డ్యూటీ అంటూ. ఈ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ నుండే మంచి అంచనాలను ఆడియన్స్ లో క్రియేట్ చేస్తుంది. ఈ సినిమా స్టోరీ పాయింట్ ఏంటి అనేది కూడా ఇప్పుడు టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఆ న్యూస్ ప్రకారం సినిమా లో రవితేజ. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారిగా రవితేజ కనిపించబోతున్నారని అంటున్నారు ఇది మైనింగ్ మాఫియా, ఎర్రచందనం స్మగ్లర్లను ఆట కట్టించే అధికారిగా రవితేజ రోల్ ఉంటుందని కథ మొత్తం వీటి చుట్టే తిరిగుతుందని కానీ రవితేజ రోల్ కి చాలా ట్విస్ట్ లు ఉంటాయని అంటున్నారు వీటి తో పాటు మరో ఆసక్తి కరమైన లీక్ ఏంటంటే ఇందులో రవితేజ రోల్ కి కొంచం నెగటివ్ టచ్ కూడా ఉంటుందని అంటున్నారు. అప్పటి వరకు హీరో అనుకుంటే తనే విలన్ అయితే ఎలా ఉంటుంది అన్న కాన్సెప్ట్ ఉంటుందని టాక్ ఉంది కానీ వీటి పై ఇంకా నిజా నిజాలు తెలియాల్సి ఉంది.

## 30 వర్కింగ్ డేస్ కేటాయించిన రవితేజ

మొత్తం మీద ఈ సినిమా కోసం కేవలం 30 వర్కింగ్ డేస్ ని మాత్రమే కేటాయించిన రవితేజ తక్కువ టైం లోనే ఈ సినిమాను పూర్తి చేసే అవకాశం ఉంది. చిత్తూరు యాసతో రవితేజ డైలాగ్స్ ఈ సినిమా కి మేజర్ హైలెట్ అవుతాయని అంటున్నారు. బాక్స్ ఆఫీస్ దగ్గర ఇప్పుడే సాలిడ్ కంబ్యాక్ ఇచ్చిన రవితేజ ఇక బాక్ టు బాక్ మూవీస్ తో మళ్ళీ ఇయర్ కి రెండు మూడు సినిమాలు మినిమం చేసేలా ప్లాన్ చేసుకుంటూ దూసుకు పోతున్నాడు. రామారావు ఆన్ డ్యూటీ సినిమా ఇంతకు ముందే రావాల్సి ఉంది. కాని ఆ సమయం కు ఆశించిన స్థాయిలో సినిమా బిజినెస్ చేయలేక పోయింది. దాంతో సినిమా ను వాయిదా వేశారనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కూడా సినిమా బిజినెస్ ఆశించిన స్థాయి లో జరగలేదనే ప్రచారం జరిగింది. దాంతో సినిమాను ఓన్ రిస్క్ తో సినిమాను విడుదల చేయబోతున్నారట.

ఈ సినిమాను ఎస్ ఎల్ వి సినిమాస్‌తో కలిసి రవితేజ తన సొంత నిర్మాణ సంస్థ ఆర్ టీ టీమ్ వర్క్స్ బ్యానర్ లో నిర్మించాడు. ఈ సినిమాను సొంతంగా విడుదల చేయడం ద్వారా ఖచ్చితంగా రిస్క్ ఎక్కువ అనే టాక్ వినిపిస్తుంది. సినిమా కు ప్రీ రిలీజ్ బిజినెస్ ఆశించిన స్థాయిలో కాకపోవడంకు కారణం ఇటీవల విడుదల అయిన రవితేజ ఖిలాడి సినిమా అనే టాక్ కూడా ఉంది. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఖిలాడి సినిమా బ్రేక్ ఈవెన్ సాధించడం లో విఫలం అయ్యింది. అందుకే బయ్యర్లు రామారావు ఆన్ డ్యూటీ సినిమాను కొనుగోలు చేసేందుకు వెనకాడుతున్నారు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. అందుకే ఖిలాడి సినిమా ప్రభావంతో ఈ సినిమా బిజినెస్ కూడా చాలా తగ్గిందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

ఈ సినిమాతో దర్శకుడిగా శరత్ మండవ పరిచయం అవుతున్నాడు. ఆ కారణం వల్ల కూడా సినిమా పై బయ్యర్లలో నమ్మకం కుదరడం లేదు. సినిమాకు మొదటి నుండి హైప్ క్రియేట్ చేయడంలో మేకర్స్ విఫలం అయ్యారు. కనుక సినిమా బిజినెస్ టైమ్ కు పెద్దగా సందడి చేయలేక పోయింది అనేది

ఈ సినిమాను ఎస్ ఎల్ వి సినిమాస్‌తో కలిసి రవితేజ తన సొంత నిర్మాణ సంస్థ ఆర్ టీ టీమ్ వర్క్స్ బ్యానర్ లో నిర్మించాడు. ఈ సినిమాను సొంతంగా విడుదల చేయడం ద్వారా ఖచ్చితంగా రిస్క్ ఎక్కువ అనే టాక్ వినిపిస్తుంది. సినిమా కు ప్రీ రిలీజ్ బిజినెస్ ఆశించిన స్థాయిలో కాకపోవడంకు కారణం ఇటీవల విడుదల అయిన రవితేజ ఖిలాడి సినిమా అనే టాక్ కూడా ఉంది.

కొందరి అభిప్రాయం. రవితేజకు జోడీగా ఈ సినిమా లో రజిష విజయన్ నటించగా కీలక పాత్రలో దివ్యాంశ కౌశిక్.. నాజర్.. పవిత్ర లోకేష్ లు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాలో రవితేజ ఒక ప్రభుత్వ అధికారిగా కనిపించబోతున్నాడు.

## మళ్లీ లిప్ లాక్ సీన్‌లో మాస్ మహారాజ్

ఒకప్పుడు ఇంగ్లీష్ సినిమాల్లోనే.. అప్పుడప్పుడు కనిపించే లిప్లాక్.. ఇప్పుడు మరీ కామన్ అయిపోయింది. అదో ప్రైవేటు పని.. బహిరంగంగా చేయకూడని పని దగ్గరి నుంచి.. ప్రేమను ఎక్స్ ప్రెస్ చేసే ది బెస్ట్ వేగా మారిపోయింది. సినిమాల్లో ఎమోషన్ పండించేందుకు.. శృంగారాన్ని చూపించేందుకు.. ప్రేమను ఎక్స్‌ప్రెస్ చేసేందుకు.. లిప్ లాక్ సీన్లే ది బెస్ట్ అనే థాట్ను కూడా మేకర్స్ లో కలిగించేసింది. పనిలో పనిగా యూత్ను అట్రాక్ట్ చేయొచ్చనే మైండ్ సెట్ను వారిలో ఫిక్స్ అం ు ు పోయే ు లా చేసేంది. అం దుకే అ న ్న ట్ు.. హాలీవుడ్ సిని మ ా ల్లో క నిపించే ఈ సీన్లన ం..





మారిన కాలానికి అను గుణంగా.. సినిమాల్లో సిచ్యూవేషన్స్ అండ్ మార్కటింగ్ ప్లాన్స్ ను బేస్ చేసుకుని మరీ.. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోకి తీసుకొచ్చారు కొంత మంది మేకర్స్. అలా ఎంట్రీ ఇచ్చిన ఈ లిప్ లాక్ సీన్లకు సీనియర్ హీరోల దగ్గర నుంచి యంగ్ అండ్ అప్కమింగ్ హీల వరకు ప్రతీ ఒక్కరూ ఓకే చెబుతున్నారు. తమ ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ను ఎంటర్టైన్ చేస్తున్నారు. అలా తాజాగా మాస్ మహారాజ్ రవితేజ కూడా లిప్ లాక్ సీన్లకు వరుసగా ఓకే చెబుతూ.. ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అవుతున్నారు.

ఇక రవితేజ.. రమేష్ వర్మ డైరెక్షన్లో వచ్చిన ఖిలాడీ సినిమాతో లిప్ లాక్ చేయడం స్టార్ట్ చేశారు. ఈ సినిమాలో నటించిన ఇద్దరు హీరోయిన్లు.. మీనాక్షి చౌదరి, డింపుల్ హయతిని లిప్ లాక్ చేశారు. లిప్ లాక్ చేయడమే కాదు.. థియేటర్లో తన మాస్ ఫ్యాన్స్ నుంచి దిమ్మతిరిగే రెస్పాన్స్ రాబట్టి.. సినిమాకు ప్లస్ అయ్యేలా చేశారు. టాలీవుడ్లో లిప్ లాక్ చేసిన హీరోల్లో ఒకరిగా నిలిచారు. ఇక ఈ సినిమా తరువాత రవితేజ చేసిన మరో సినిమా రామారావు ఆన్ డ్యూటీ. శరత్ మండువ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో రవితేజ ఓ పవర్ ఫుల్ రోల్లో యాక్ట్ చేస్తున్నారు. ఇక రీసెంట్ గా రిలీజైన ట్రైలర్తో సినిమాపై విపరీతంగా అంచనాలు పెంచేశారు రవితేజ. పెంచేయడే కాదు..ట్రైలర్లోనే హీరోయిన్ దివ్యాంశ కౌశిక్ని లిప్ లాక్ చేసి తన సినిమాల్లో లిప్ లాక్ లు ఇక కంటిన్యూ అనే హింట్ను తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ కు ఇచ్చారు. ఈ లిప్ లాక్ తో నెట్టింట వైరల్ అవుతున్నారు. వైరల్ అవ్వడమే కాదు.. సీరియల్ కిస్సర్ గా మారుతున్నారనే కామెంట్ను సోషల్ మీడియాలో రాబట్టుకున్నారు ఈ మాస్ మహారాజా..!

# కలర్‌ఫొటోలో అంత కంటెంట్ ఉందా?

'కలర్ ఫోటో' ఎందుకంత స్పెషల్? నేషనల్ అవార్డు కంటెంట్ క్రియేటర్లకు ఎటువంటి కాన్ఫిడెన్స్ ఇస్తుంది? జాతీయ పురస్కారాల్లో తెలుగు సినిమా 'కలర్ ఫోటో' సత్తా చాటింది. ఉత్తమ ప్రాంతీయ చిత్రం (తెలుగు)గా విజయ కేతనం ఎగురవేసింది. కంటెంట్ క్రియేటర్లకు ఊపిరి పోసింది. ఈ సినిమా ప్రత్యేకత ఏంటి? 'కలర్ ఫోటో'లో సుహాష్, చాందిని చౌదరి, సునీల్, దివ్య శ్రీపాద, వైవా హర్ష లాంటి పెద్దగా ఇమేజ్ లేని ఆర్టిస్టులున్నారు. సినిమా మొత్తం రూ. 50 లక్షలలోపే బడ్జెట్ అయివుంటుంది. ఎందుకంటే భారీ సెట్టింగులు, ఛేజింగులు ఉండవు కనుక.

బాహుబలిలో దేవసేన చెప్పిన డైలాగ్ గుర్తుందా? ఇప్పుడు 'బాహుబలి'లో డైలాగ్ ప్రస్తావన ఎందుకు అంటే... 'కలర్ ఫోటో'కు జాతీయ పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా పురస్కారం వచ్చిన తర్వాత ఒక మాట చెప్పాలనిపిస్తోంది.

**కంటెంట్ క్రియేటర్లూ... ఊపిరి పీల్చుకోండి!**

'కలర్ ఫోటో'కి అవార్డు వచ్చింది! జాతీయ స్థాయిలో సత్తా చాటింది! జాతీయ పురస్కారాల్లో తెలుగు చలన చిత్ర పరిశ్రమ 'కలర్ ఫోటో'తో బోణీ కొట్టలేదు. గతంలో పలు చిత్రాలకు అవార్డులు వచ్చాయి. 'కలర్ ఫోటో' తర్వాత కూడా తప్పకుండా అవార్డులు వస్తాయి. మరి, 'కలర్ ఫోటో' ప్రత్యేకత ఏంటి? ఈ సినిమా ఎందుకు అంత స్పెషల్? అంటే... కంటెంట్ నుంచి కాస్ట్ అండ్ క్రూ వరకు ఒక్కసారి చూడాలి.

**యూట్యూబ్ టు నేషనల్ అవార్డ్స్**

'కలర్ ఫోటో'లో హీరో ఎవరు? సుహాస్! ఈ సినిమాకు ముందు ఏ సినిమాలో హీరోగా నటించారు? అని ప్రశ్నించుకుంటే... ఏమీ కనిపించవు. కానీ, చాలా సినిమాల్లో హీరో స్నేహితుడిగా కనిపించారు. అంతకు ముందు యూట్యూబ్లో కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశారు. 'కలర్ ఫోటో' దర్శకుడు ఎవరు? సందీప్ రాజ్! ఈ సినిమాకు ముందు ఆయన ఎన్ని సినిమాలకు దర్శకత్వం వహించారు? అంటే... ఏమీ కనిపించవు. యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్ కొన్ని తీశారు. హీరోగా సుహాస్కు, దర్శకుడిగా సందీప్ రాజ్కు 'కలర్ ఫోటో' ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. ఈ సినిమాకు ప్రశంసలు, పురస్కారాలు వచ్చాయి! అంతకు మించి చాలా మంది కంటెంట్ క్రియేటర్లకు ఊపిరి ఇచ్చింది. ఎందుకంటే... షార్ట్ ఫిలిమ్స్ తీయడంలో చిన్నతనం లేదని, అవకాశం వస్తే ఫీచర్ ఫిలిమ్స్తో సత్తా చాటవచ్చని కాన్ఫిడెన్స్ ఇచ్చింది. అవార్డులకు మించిన గొప్ప ఘనత అది.

**ఆఫ్ట్రాల్ షార్ట్ ఫిలిమ్స్ చేసుకునే నా కొడుకులు కాదు - సుహాస్**

'ఆఫ్ట్రాల్ షార్ట్ ఫిలిమ్స్ చేసుకునే నా కొడుకులు' అంటూ స్నేహితుడు, దర్శకుడు సందీప్ రాజ్ను ఆత్మీయంగా కౌగిలించుకుంటున్న వీడియో సుహాస్ పోస్ట్ చేశారు. అందులో కించిత్ గర్వం తొణికిసలాడింది. ఆ గర్వం ఉండటంలో తప్పు కూడా లేదేమో! ఎందుకంటే... సినిమా చేసే ముందు ఎన్ని అవమానాలు ఎదుర్కొని ఉండి ఉంటారు? ఇప్పుడు వాళ్ళందరికీ జాతీయ పురస్కారంతో సమాధానం చెప్పినట్టు అయ్యింది. ఇప్పుడు సుహాస్, సందీప్ రాజ్ ఆఫ్ట్రాల్ షార్ట్ ఫిలిమ్స్ చేసుకునే వాళ్ళు కాదు, నేషనల్ అవార్డ్ ఫిల్మ్ తీసినోళ్ళు!

**అందులోనూ 'కలర్ ఫోటో' ట్రెండ్ సెట్టర్!**

తమిళంలో, మలయాళంలో కంటెంట్ ఉన్న చిత్రాలు వచ్చినప్పుడు 'తెలుగులో ఇటువంటి చిత్రాలు ఎందుకు రావు?' అని కొంత మంది ప్రశ్నిస్తూ ఉంటారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పిన సినిమా కూడా 'కలర్ ఫోటో'. కమర్షియల్ కొలతలు మార్చిన సినిమా కూడా! 'కలర్ ఫోటో'లో కథానాయకుడు అందగాడు కాదు, ఆరడుగుల ఆజానుబాహుడు అసలే కాదు! సుహాస్ నల్లగా ఉన్నాడు... అయితేనేం? అతడి రంగును ప్రేక్షకులు చూడలేదు. అతడిలో నటన చూశారు. ప్రశంసించారు. రంగు లేదంటే ఎత్తు తక్కువ అని ఆత్మనూన్యత భావం కల యువతీ యువకులకు ఆత్మవిశ్వాసం ఇచ్చిన చిత్రమిది.



రూపురేఖలు, వర్ణ వివక్ష వంటి పలు అంశాలను సున్నితంగా ప్రస్తావించిన చిత్రం 'కలర్ ఫోటో'. 'హృదయ కాలేయం' ఫేమ్ సాయి రాజేష్ కథ అందించినా... సందీప్ రాజ్ అర్థవంతమైన సంభాషణలు కథలో మరింత ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లాయి. ఒక్క డైలాగ్ను ప్రస్తావించలేం... చాలా సన్నివేశాల్లో స్పేస్ తీసుకుని మరీ సమాజంలో పలు అంశాలను సూటిగా ప్రశ్నించారు. 'కలర్ ఫోటో' విజయంలో కథానాయిక చాందిని చౌదరి, విలన్ రోల్ చేసిన సునీల్, సంగీత దర్శకుడు కాల భైరవ పాత్రనూ విస్మరించలేం. ప్రతి ఒక్కరూ సినిమాకు ప్రాణం పెట్టి పని చేశారు.

కమర్షియల్ లెక్కల పరంగా హీరో మరణిస్తే సినివమా విజయం సాధించదని కొందరు భావిస్తుంటారు. అది తప్పని రుజువు చేసిన సినిమాల్లో 'కలర్ ఫోటో' కూడా ఒకటిగా నిలుస్తుంది. ఇలా పలు అంశాల్లో ఈ సినిమా ట్రెండ్ సెట్ చేసింది. అన్నట్టు... జాతీయ పురస్కారాలకు సినిమాలను ఎంపిక చేసే జ్యూరీ సభ్యులతో పాటు ప్రేక్షకులు, విమర్శకులను మెప్పించిన 'కలర్ ఫోటో' ఎక్కడ విడుదలైంది? 'ఆహా' ఓటీటీలో! థియేటర్లలో మాత్రమే కాదు... డైరెక్టుగా ఓటీటీలో విడుదలైనా సినిమాలో కంటెంట్ ఉంటే అద్భుతాలు క్రియేట్ చేస్తుందని చెప్పడానికి 'కలర్ ఫోటో' ఒక ఉదాహరణ. ఓటీటీలో విడుదలైన 'ఆకాశమే నీ హద్దురా'కూ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రం, నటుడు, నటి పురస్కారాలతో ఆ సినిమా సత్తా చాటింది.



'కలర్ ఫోటో'లో హీరో ఎవరు? సుహాస్! ఈ సినిమాకు ముందు ఏ సినిమాలో హీరోగా నటించారు? అని ప్రశ్నించుకుంటే... ఏమీ కనిపించవు. కానీ, చాలా సినిమాల్లో హీరో స్నేహితుడిగా కనిపించారు. అంతకు ముందు యూట్యూబ్లో కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశారు. 'కలర్ ఫోటో' దర్శకుడు ఎవరు? సందీప్ రాజ్! ఈ సినిమాకు ముందు ఆయన ఎన్ని సినిమాలకు దర్శకత్వం వహించారు? అంటే... ఏమీ కనిపించవు. యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్ కొన్ని తీశారు. హీరోగా సుహాస్కు, దర్శకుడిగా సందీప్ రాజ్కు 'కలర్ ఫోటో' ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. ఈ సినిమాకు ప్రశంసలు, పురస్కారాలు వచ్చాయి! అంతకు మించి చాలా మంది కంటెంట్ క్రియేటర్లకు ఊపిరి ఇచ్చింది. ఎందుకంటే... షార్ట్ ఫిలిమ్స్ తీయడంలో చిన్నతనం లేదని, అవకాశం వస్తే ఫీచర్ ఫిలిమ్స్తో సత్తా చాటవచ్చని కాన్ఫిడెన్స్ ఇచ్చింది. అవార్డులకు మించిన గొప్ప ఘనత అది.

# హాలీవుడ్‌ని శాసిస్తున్న మన దక్షిణాది



ప్రపంచీకరణతో సరిహద్దులు చెరిగిపోతున్నాయి. ఇప్పుడే కాదు ఎల్లలు లేని కళలు ఏ నాడో సాగరాలు దాటి సందడి చేస్తున్నాయి. ఈ సమయంలో మరింతగా కళలు కళకళలాడే పరిస్థితి ఏర్పడింది. సకల కళలకు వేదికగా నిలచిన సినిమా రంగం ఉత్తర, దక్షిణ తూర్పు, పడమర భేదాలను తుడిచివేయనుందని పరిశీలకులు ఘోషిస్తున్నారు. ప్రపంచ సినిమాను శాసించిన హాలీవుడ్ చూపు ప్రస్తుతం భారతదేశం వైపు సాగుతోంది. ఇప్పుడే కాదు, తమ కళలకు, కథలకు అనువైన వాతావరణం కోసం హాలీవుడ్ పలుమార్లు భారతదేశంలో కాలుమోపింది. అయితే ఇప్పుడు ఏకంగా భారతీయ సినిమాల నిర్మాణంలో పాలు పంచుకోవడానికి హాలీవుడ్ నిర్మాణ సంస్థలు దృ‌ఎష్టి సారిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే సోనీ పిక్చర్స్ సంస్థ భారతీయ సినిమాల నిర్మాణంలో పాలు పంచుకోవడానికి ఉవ్విళ్ళూరుతున్నట్టు ఆ సంస్థ ప్రెసిడెంట్ శాన్ ఫోర్డ్ పానిచ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

గతంలో భారతీయ దర్శకనిర్మాతలు హాలీవుడ్ వెళ్ళి అక్కడి నిర్మాణ సంస్థలు, భారీ స్టూడియోస్ తో కలసి కొన్ని చిత్రాలు నిర్మించారు. కానీ, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అందరూ పెద్ద పీట వేస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో భారతీయ సంస్కృతి పరిఢవిల్లడానికి వివేకానందుడు, పరమహంస యోగానంద వంటి యోగిపుంగవులు, ఇస్కాన్ వంటి సంస్థలు కృషి చేశాయి. భారతీయతపై ఆకర్షితులైన ఎందరో హాలీవుడ్ తారలు మన సంస్కృతిని ఆరాధించి, ఆనందించిన సంఘటనలూ ఉన్నాయి. జూలియా రాబర్ట్స్, మడోన్నా, సిల్వెస్టర్ స్టాలోన్, హ్యూ జాక్ మన్, క్లాయిడి సియెల్నా, రస్సెల్ బ్రాండ్ వంటివారు కొన్నేళ్ళ క్రితమే హైందవ సంప్రదాయంలోని గొప్పతనానికి ఆకర్షితులై మన దేశం సందర్శించారు. ఇక్కడి ఆధ్యాత్మిక గురువుల వద్ద శిష్యరికమూ చేశారు. స్టీవెన్ సీగల్, గోల్డీ జియన్నే హాన్ వంటి తారలు బుద్ధిజంవైపు మొగ్గు చూపించారు. బుద్ధుని జన్మస్థలమైన భారతదేశాన్ని వారెంతో పవిత్రగానూ భావించి, సందర్శించారు. ఇలా హాలీవుడ్ టాప్ స్టార్సే మన భారతీయ సంస్కృతికి ఆకర్షితులయ్యారు.

ప్రస్తుతం అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో మన భారతీయ చిత్రాలు విరివిగా ప్రదర్శితమవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సామాన్యులెందరో మన సంస్కృతిని గౌరవిస్తున్నారు. కొందరు అమెరికన్లు అదే పనిగా మన సినిమాల్లోని కట్టుబొట్టు చూడటానికి, వేషధారణ చూసి దానిని అనుసరించడానికి మన చిత్రాలను చూస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే భారతీయ సినిమాలకు పాశ్చాత్య దేశాల్లోనూ ఆదరణ ఉందని సోనీ పిక్చర్స్ సంస్థ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మరికొన్ని హాలీవుడ్ నిర్మాణ సంస్థలు కూడా భారతీయ సినిమాలను విరివిగా నిర్మించడానికి ఉత్సాహం చూపిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఆలోచించాలి



సినిమాను ఓ పరిశ్రమగా గుర్తించాలని, ఇతర పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు, ధనసహాయం అందించాలనీ ఎప్పటి నుంచో మన సినీజనం ఆకాంక్షిస్తున్నారు. అది అభిలాషగానే ఉండి పోయింది. ఇతర పరిశ్రమలలో విదేశీ పెట్టుబడికి భారతదేశం అంగీకరిస్తున్న సమయమిది. ఈ నేపథ్యంలోనే భారతీయ చిత్రసీమలో విదేశీ పెట్టుబడులను అనుమతిస్తే మరింత మేలురకమైన సినిమాలు రూపొందు తాయి. అంతేకాదు, పాశ్చాత్య దేశాల్లో మన భారతీయ సినిమా మరింతగా వెలుగులు విరజిమ్మే అవకాశాలు నెలకొంటాయి. దరిమిలా భారతదేశం ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంది. చిత్రసీమలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే మన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకొనే చర్యలు చేపట్టాలి. తద్వారా చిన్న సినిమాలకు అండగా నిలిచే నేషనల్ ఫిలిమ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ వంటి సంస్థలకు నిధులు సమకూర్చే సదుపాయమూ దక్కుతుంది. అప్పుడు మరెందరో సినీఔత్సాహికులకు ఉపాధి కూడా లభిస్తుంది. ఈ దిశగా సినీజనం, ప్రభుత్వాలు ఆలోచిస్తే సినిమా పరంగానూ దేశ ఆర్థిక పరిస్థితిని కొంతయినా చక్కదిద్దుకొనే వెసలుబాటు కలుగుతుంది.

## హద్దులు చెరిపేస్తున్న పాన్ ఇండియా



ఒకప్పుడు మన దేశంలోనే ఉత్తర భారతీయ చిత్రాలు, దక్షిణ భారతీయ సినిమాలు అనే భేదం కనిపించేది. ప్రస్తుతం దక్షిణాది నుండి బయలు దేరిన పాన్ ఇండియా మూవీస్ ఈ తేడాలను చెరిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాది చలనచిత్ర నిర్మాతలు, దక్షిణాది సినిమా ప్రొడ్యూసర్స్ కలసి కట్టుగా చిత్రాలను నిర్మించి, మన భారతీయ సినిమాను ప్రపంచవ్యాప్తంగా వెలిగేలా చేయవచ్చు. ఆ దిశగా ఇప్పటికే కొందరు సౌత్ ఫిలిమ్ ప్రొడ్యూసర్స్, నార్త్ మూవీ మేకర్స్ అడుగులు వేశారు. ఈ నేపథ్యంలో వీళ్ళు విదేశీ పెట్టుబడులనూ సమయోచితంగా వినియోగించుకొని, ప్రపంచ సినీ అభిమానులు మెచ్చే నాణ్యమైన చిత్రాలను అత్యత అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించవచ్చు. ఒకప్పుడు హాలీవుడ్ సినిమా ఎన్నికోట్లు ఖర్చుపెట్టి తీసినా, ప్రపంచవ్యాప్తంగా సదరు చిత్రాలకు ఆదరణ ఉండేది కావున, ఫ్లాప్ టాక్ వచ్చినా భారీ నష్టాల నుండి తప్పుకొనే వీలుండేది. అయితే జనం మెచ్చే కథ, కథనంతో తీసిన హాలీవుడ్ మూవీస్ ప్రపంచ వ్యాప్తంగా జయకేతనం ఎగురవేసి, పెట్టిన పెట్టుబడికంటే ఎన్నో రెట్లు లాభాలు ఆర్జించిన విషయాన్ని మరువరాదు. జేమ్స్ కామెరాన్ తెరకెక్కించిన అవతార్ సినిమా 13 ఏళ్ళ క్రితమే వరల్డ్ బాక్సాఫీస్ ను షేక్ చేసింది. అందులోని కథావస్తువు మన రామాయణాన్ని పోలివుండడం, పాత్రల వేషధారణ సైతం మన పురాణ గాథలను గుర్తు చేయడం గమనార్హం! అందువల్ల మన సినీజనం భారతీయత ఉట్టిపడే కథలు, కథనాలతో సిద్ధమై విదేశీ పెట్టుబడులతోనూ దేశవిదేశాల్లోని సినీఫ్యాన్స్ ను ఆకట్టుకొనే చిత్రాలు నిర్మిస్తే జయ్ హో అంటూ విజయ గీతాలు పాడుకోవచ్చు.

# ధనుష్ ది గ్రే మ్యాన్... థ్రిల్ మిస్




సినిమా రివ్యూ: ది గ్రే మ్యాన్
నటీనటులు: ర్యాన్ గోస్లింగ్, క్రిస్ ఇవాన్స్, అనా డి ఆర్మాస్, ధనుష్, జెస్సికా హెన్ విక్, జూలియా బట్టర్స్, బిల్లీ బాబ్ థ్రోన్టన్ తదితరులు
కథ: మార్క్ గ్రీనీ
సినిమాటోగ్రఫీ: స్టీఫెన్ ఎఫ్ విండోన్
సంగీతం: హెన్రీ జాక్ మ్యాన్
దర్శకత్వం: రూసో బ్రదర్స్ (ఆంటోనీ, జో)
విడుదల తేదీ: జూలై 22, 2022
ఓటీటీ వేదిక: నెట్‌ఫ్లిక్స్

హాలీవుడ్ మూవీస్ కోసం ఇండియాలో ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్ వెయిట్ చేస్తారు. నెట్‌ఫిక్స్‌లో సినిమాలు చూసేవారూ ఉన్నారు. అయితే... ధనుష్ ఓ క్యారెక్టర్లో నటించిన కారణంగా దక్షిణాది ప్రేక్షకులకు సైతం 'ది గ్రే మ్యాన్' గురించి తెలిసింది. 'అవెంజర్స్ ఇన్ఫినిటీ వార్', 'అవెంజర్స్ ఎండ్ గేమ్' తర్వాత దర్శక ద్వయం, రూసో బ్రదర్స్ తెరకెక్కించిన ఈ యాక్షన్ సినిమా ఎలా ఉంది ? ప్రేక్షకులకు థ్రిల్ కలిగించిందా?

**కథ :**

అమెరికన్ సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)లో సిక్స్ (ర్యాన్ గోస్లింగ్) ఒక ఏజెంట్. అతడికి అంటూ కొన్ని విలువలు ఉంటాయి. చిన్న పిల్లలను చంపడం ఇష్టం ఉండదు. అతడిని అందరూ గ్రే మ్యాన్ అంటుంటారు. బ్యాంకాక్లో మిషన్ మీద వెళ్లిన అతడికి సీఐఏలో ఉన్నత అకారులకు చెందిన కొన్ని రహస్యాలు కల పెన్ డ్రైవ్ దొరుకుతుంది. ఆ సమాచారం బయటకు రాకుండా ఉండటం కోసం సిక్స్ను చంపేయమని సీఐఏ మాజీ ఏజెంట్, సైకో లాంటి లాయిడ్ (క్రిస్ ఇవాన్స్)ను నియమిస్తారు. సిక్స్‌కు లాయిడ్ అండ్ టీమ్ చంపేసిందా? లేదా?




సిక్స్‌కు సహచర ఉద్యోగి డానీ మిరండా (అనా డి ఆర్మాస్) ఎటువంటి సహాయం చేసింది? సిక్స్ కాపాడాలనుకుంటున్న చిన్న పాప క్లైర్ (జూలియా బట్టర్స్) ఎవరు? చివరికి ఏమైంది? అనేది మిగతా సినిమా.

**విశ్లేషణ :**

యాక్షన్... యాక్షన్... యాక్షన్... సిక్స్ అలియాస్ ర్యాన్ గోస్లింగ్ యాక్షన్ అవాయిడ్ చేయాలని చూస్తాడు. కానీ, అతడిని యాక్షన్ వదిలి పెట్టలేదు. 'ది గ్రే మ్యాన్' చూశాక సినిమాలో ఏవుంది? అని ఆలోచిస్తే... యాక్షన్ తప్ప మరొకటి లేదు.

'ది గ్రే మ్యాన్' కథ, కథా నేపథ్యం, హీరో క్యారెక్టర్ కొత్తగా ఏమీ అనిపించదు. జేమ్స్ బాండ్, మిషన్ ఇంపాజిబుల్ ఫ్రాంఛైజీలను గుర్తు చేస్తుంది. గాల్లో, నేలపై, నీటిలో... ఏజెంట్ సిక్స్ ఎక్కడైనా ఫైట్ చేస్తాడు. ఎటువంటి ప్రమాదం, పరిస్థితుల నుంచి అయినా తప్పించుకుంటాడు. అందువల్ల, ఏదీ కొత్తగా అనిపించదు. యాక్షన్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రఫీలో రిచ్నెస్ కనిపిస్తుంది.

'ది గ్రే మ్యాన్' ట్రైలర్ చూసినప్పుడు ఇదొక యాక్షన్ థ్రిల్లర్ అనే ఫీలింగ్ కలిగింది. సినిమాలో యాక్షన్ అయితే ఉంది కానీ... థ్రిల్ మాత్రం లేదు. సుమారు పది ఫైట్స్ ఉన్నట్టు ఉన్నాయి. వాటిని కనెక్ట్ చేసే కథ 'ది గ్రే మ్యాన్'లో కరువైంది. యాక్షన్ మధ్యలో లీడ్ కాస్ట్లో గ్రే షేడ్స్ చూపించే సన్నివేశాలు తక్కువ అయ్యాయి.

'ది గ్రే మ్యాన్' కథ, కథా నేపథ్యం, హీరో క్యారెక్టర్ కొత్తగా ఏమీ అనిపించదు. జేమ్స్ బాండ్, మిషన్ ఇంపాజిబుల్ ఫ్రాంఛైజీలను గుర్తు చేస్తుంది. గాల్లో, నేలపై, నీటిలో... ఏజెంట్ సిక్స్ ఎక్కడైనా ఫైట్ చేస్తాడు. ఎటువంటి ప్రమాదం, పరిస్థితుల నుంచి అయినా తప్పించుకుంటాడు. అందువల్ల, ఏదీ కొత్తగా అనిపించదు. యాక్షన్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రఫీలో రిచ్నెస్ కనిపిస్తుంది. రూసో బ్రదర్స్ యాక్షన్ మీద పెట్టిన శ్రద్ధ కథపై పెట్టలేదు. హీరోకి ఫ్లాష్బ్యాక్ ఉంటుంది. దాన్ని సరిగా ఎస్టాబ్లిష్ చేయలేదు.

**ఎవరెవరు ఎలా చేశారు?:**

ర్యాన్ గోస్లింగ్ ఫైట్స్ చేశారు. కొన్ని సీన్స్లో సెటిల్డ్గా చేశారు. అందంగా కనిపించారు. యాక్షన్ స్టార్ అనిపించుకునే ప్రయత్నం చేశారు. అయితే... క్యారెక్టర్లో కొత్తదనం లేకపోవడంతో ఆయన అంతకు మించే చేసేది ఏమీ లేదు. క్రిస్ ఇవాన్స్ పాత్రలో సైకో లక్షణాలు ఉండటంతో నటుడిగా కొత్తదనం చూపించే అవకాశం దక్కింది. ప్రతి సీన్ ఎంజాయ్ చేస్తూ చేసినట్టు అనిపిస్తుంది. లాస్ట్ ఫైట్లో క్రిస్ చూపించిన యాటిట్యూడ్ సూపర్. అనా డి ఆర్మాస్ నటన బావుంది. కానీ, ఆమెకు టాలెంట్ చూపించే అవకాశం దక్కలేదు. ధనుష్ పాత్ర రెండు మూడు సన్నివేశాలకు పరిమితం అయ్యింది. అయితే... ర్యాన్, అనాతో ఫైట్ చేశారు. బాలనటి జూలియా బట్టర్స్, ర్యాన్ గోస్లింగ్ మధ్య ప్రారంభంలో వచ్చే సీన్స్ కాస్త నవ్విస్తే... తర్వాత వచ్చే సీన్స్ ఎమోషనల్ గా ఉంటాయి.

**ఫైనల్‌గా రిజల్ట్:**

చివరగా చెప్పేది ఏంటంటే?: యాక్షన్ ప్రియులను ఆకట్టుకునే అంశాలు 'ది గ్రే మ్యాన్'లో ఉన్నాయి. యాక్షన్ మాత్రమే కాకుండా కథ కోరుకునే వాళ్లను ఈ సినిమా ఆకట్టుకోవడం కష్టమే. ధనుష్ కోసం చూడాలనుకుంటే అభిమానులు చూడొచ్చు. కాకపోతే ఆయన స్క్రీన్ టైమ్ తక్కువ.






సూర్య చిత్ర
www.suryaa.com



## క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్

# ఏజెంట్ ఆనంద్ సంతోష్

యూట్యూబర్‌గా తనకంటూ ఓ ఇమేజ్ ని సంపాదించుకున్నారు షణ్ముఖ్ జశ్వంత్. సోషల్ మీడియాలో అతడి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. బిగ్ బాస్ షో వలన అతడిపై కొంత నెగెటివిటీ వచ్చినప్పటికీ.. కెరీర్ పరంగా ఎలాంటి ఎఫెక్ట్ పడలేదు. ఇప్పటికే యూట్యూబ్ లో పలు సిరీస్ లు చేసిన షణ్ముఖ్ 'ఆహా' కోసం మరో వెబ్ సిరీస్ చేశారు. అదే 'ఏజెంట్ ఆనంద్ సంతోష్'. శుక్రవారం నాడు ఈ సిరీస్ కి సంబంధించిన రెండు ఎపిసోడ్స్ ను విడుదల చేశారు. అవి ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

వెబ్ సిరీస్ రివ్యూ: ఏజెంట్ ఆనంద్ సంతోష్
దర్శకుడు: అరుణ్ పవార్
నటీనటులు: షణ్ముఖ్ జస్వంత్, వైశాలి రాజ్, అలంకృత షా, పృథ్వీ జఖాస్ తదితరులు
సినిమాటోగ్రఫీ: ధనుష్ భాస్కర్
సంగీతం: అజయ్ అరసాడకథ: సుబ్బు కె
దర్శకత్వం: అరుణ్ పవార్
విడుదల తేదీ: జూలై 22, 2022
ఓటీటీ వేదిక: ఆహా

**కథ:**
ఆనంద్ సంతోష్ (షణ్ముఖ్ జస్వంత్) ఒక డిటెక్టివ్ ఏజెంట్. తన స్నేహితుడు అయోమయం(పృథ్వీ జఖాన్)తో కలిసి సిల్లీ కేసులు పరిష్కరిస్తుంటారు. పక్కింట్లో వారి చెప్పులు పోయాయని, వాటర్ క్యాన్ మిస్ అయిందని ఇలాంటి కేసులు అతడి దగ్గరకి వస్తుంటాయి. సరైన కేసు కోసం ఎదురు చూస్తుంటాడు ఆనంద్ సంతోష్. అదే సమయంలో తను ప్రేమించిన అమ్మాయి తండ్రి.. ఉద్యోగం చేస్తేనే పెళ్లి చేస్తానని చెప్పడంతో.. తన ప్రేమ కోసం ఒక డిటెక్టివ్ ఆఫీస్ లో జాయిన్ అవుతాడు ఆనంద్ సంతోష్. ఆ ఆఫీస్ కి కొన్ని రూల్స్ ఉంటాయి. అందులో మెయిన్ రూల్ ఏంటంటే.. వారి స్థోమతకు మించిన కేసులు ఒప్పుకోకూడదు. అదే సమయంలో హైదరాబాద్లోని కూకట్‌పల్లిలో కొంతమంది అమ్మాయిల కిడ్నాపులు జరుగుతుంటాయి. మరి కేసుని ఆనంద్ సంతోష్ ఒప్పుకుంటాడా..? అనేది తరువాతి ఎపిసోడ్స్ లో చూడాలి!



**రెండు ఎపిసోడ్స్ ఎలా ఉన్నాయంటే..?**
ఏజెంట్ ఆనంద్(షణ్ముఖ్)ని చంపడానికి రౌడీలు వెంటపడే సన్నివేశంతో మొదటి ఎపిసోడ్ మొదలైంది. 'పోకిరి'లో మహేష్ బాబు రేంజ్‌లో హీరోకి ఇంట్రడక్షన్ ఇచ్చారు. ఆ తరువాత క్యారెక్టర్స్‌ను పరిచయం చేస్తూ.. కామెడీ సీన్స్ తో స్టోరీని నడిపించారు. పేరెంట్స్ కి చెప్పకుండా ఒక అమ్మాయి ట్రిప్‌కి వెళ్తుంది. దీంతో ఆమె మిస్ అయిందనుకొని ఏజెంట్ ను సంప్రదిస్తారు తల్లిదండ్రులు. ఆ కేసుని పరిష్కరించడానికి హీరో, అతడి స్నేహితుడు అమ్మాయి ఇంటికి వెళ్లే సన్నివేశాలు కాస్త ఇరిటేట్ చేస్తాయి. వెబ్ సిరీస్ కాబట్టి డైరెక్ట్ గా స్టోరీలోకి వెళ్లకుండా చిన్న చిన్న ప్లాట్స్ తో నిదానంగా స్టోరీలోకి వెళ్లేలా ప్లాన్ చేసుకున్నారు.



అందుకే మొదటి రెండు ఎపిసోడ్స్ లో పెద్దగా మేటర్ ఏం లేదు. హీరో క్యారెక్టర్, అతడి ప్రేమ కథ, కొన్ని కామెడీ సన్నివేశాలను చూపించారు. ముప్పై నిమిషాల గల ఈ రెండు ఎపిసోడ్స్ ఏవరేజ్ గా ఉన్నాయి. ఏజెంట్ పాత్రలో షణ్ముఖ్ బాగానే నటించాడు. అతడి కామెడీ టైమింగ్ కూడా ఓకే అనిపిస్తుంది. హీరో ఫ్రెండ్ క్యారెక్టర్‌గా పృథ్వీ పర్వాలేదనిపించారు. ఇన్నోసెంట్ ఏజెంట్ గా కనిపించాడు. మిగిలిన నటీనటులు తమవంతు న్యాయం చేశారు.
ఈ సిరీస్ కి రైటర్ గా పని చేసిన సుబ్బు.. ఇదివరకు 'సూర్య', 'సాఫ్ట్‌వేర్ డెవెలపర్' వంటి హిట్ వెబ్ సిరీస్ లకు పని చేశారు. మరి ఈ సిరీస్‌కి ఎలాంటి కథ అందించారో పూర్తి ఎపిసోడ్స్ విడుదలైతే గానీ చెప్పలేం. దర్శకుడిగా అరుణ్ పవార్ ఈ రెండు ఎపిసోడ్స్ ను తెరకెక్కించడంలో సక్సెస్ అయ్యారు. కొన్ని సన్నివేశాలను బాగానే తీయగలిగారు.




టెక్నికల్‌గా ఈ సిరీస్ పర్వాలేదనిపించింది. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ సిరీస్ కి తగ్గట్లుగా ఉన్నాయి.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 29 జూలై 2022



రామారావు ఆన్ డ్యూటీ



ఆది



లాల్‌సింగ్ చద్దా



నందమూరి బాలకృష్ణ



సీతారామం



విక్రాంత్ రోణ




వంశీపైడిపల్లి



బింబిసార



శ్రీపాకాల

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



ప్రియాంక జవాల్కర్